DD9 వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం, నవంబర్ 30, 2025

## మేడారానికి జాతీయ హోదా ఇవ్వలేం?!

- ఉమ్మడి వరంగల్ జిల్లాల పర్యటనలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
- కేంద్రమంత్రి మాటలతో భగ్గుమన్న ఏజెన్సీ ప్రజలు
- ఏజీసి జిల్లానేత దుగ్గి చిరంజీవి ధ్వజం

4 లో



## ఇసుక లారీలతో ధ్వంసమైన రోడ్డు, టైల్స్ పనులు

- తాడ్వాయిలో ఏ అభివృద్ధి పనులు చేసినా ఇంతే..
- కోట్ల నిధులు కొల్లగొడుతున్న కాంట్రాక్టర్లు
- పట్టించుకోని ఎన్ హెచ్ అధికారులు
- ప్రయాణికులు, స్థానికులకు ఇబ్బందులు



8 లో










- గుత్తేదారులతో కుమ్మక్కై లక్షలు కాజేశారు
- చట్టాలను అపహస్యం చేస్తూ బరితెగింపు
- రిజర్వ్ ఫారెస్ట్ సాక్షిగా వృక్షాలు మాయం
- జాతీయ హరిత ట్రిబ్యునల్ ఆదేశాలు బేకాతర్
- అవినీతితో నిండిన 'అనుమతి దందా
- అడవిలోకి అక్రమ రోడ్ల విస్తరణ
- విచారణ కోరుతున్న ప్రజలు, నిమ్మకు నీరెత్తనట్టుగా అధికారులు

# కలెక్టర్ పేరుతో కాసులు కొల్లగొట్టారు



### అనుమతులు ఉన్నాయని చెప్పి అడ్డదారుల నిర్మాణం



అటవీ భూములన్ని అన్యక్రాంతమైపోతున్నాయి. రిజర్వుడ్ ఫారెస్ట్ ను కూడా గుత్తేదారులకు అమ్ముకుంటున్నారు. బినామీ ఇసుక కాంట్రాక్టర్ల వద్ద లక్షల రూపాయలు దండుకొని ఫారెస్ట్ భూమి నుండి అడ్డగోలు రహదారులకు అనుమతులు ఇచ్చారనే వాదన బలంగా వినిపిస్తుంది. రహదారిని ఏర్పాటుచేసిన ప్రాంతంలో ఉన్న ప్లాంటేషన్లను మొత్తం నిర్వీర్యం చేసి కాంట్రాక్టర్లకు కట్టబెట్టారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. వృక్షజాతి సంపదను పెంచవలసిన ఫారెస్ట్ అధికారులు ప్లాంటేషన్లకు రక్షణ కల్పించాల్సిన గురుతర బాధ్యత కలిగిన అధికారులు సైతం ఇసుక కాంట్రాక్టర్ కు దాసోహమై అడవి దందాకు అడ్డగోలు అనుమతులు ఇచ్చేస్తున్నారు. గత రెండు రోజుల నుండి ఫారెస్ట్ అధికారులకు చరవాణిలో స్పందించరు. ఆఫీసులో వెళితే కనబడరు. డిడి9 పత్రిక అందిస్తున్న వరుస కథనాల్లో నివ్వరు పోయే నిజాలు వెలుగుకు వచ్చాయి. ఇసుక కాంట్రాక్టర్ నుండి లక్షల రూపాయల్లో అవినీతి సొమ్మును మూట కట్టుకొని అధికారి హైదరాబాద్ చెక్ చేసినట్టు వార్తలు వినిపిస్తున్నాయి. అడవినీ అమ్మేసుకుంటూ ఈ తరహాపు దందా జరగడం ఏజెన్సీలో మొట్టమొదటిసారి అని ప్రకృతి ప్రేమికులు వాదిస్తున్నారు.

- మణుగూరు, డిడి9 వార్త

2 లో

## కేసీఆర్ ఉద్యమం చరిత్రలో చెరగని అక్షరాలు

- ఉద్యమ చరిత్ర తెలిసినప్పుడే చరిత్ర సృష్టించగలం
- కాంగ్రెస్ దుష్ప్రచారానికి బలైన బీఆర్ఎస్
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

8 లో





## భద్రాద్రి పంచాయతీ లో ఎన్నికల హీట్

- ముగిసిన నామినేషన్ల పర్వం
- సర్పంచ్ రేసులో 11 మంది –20 వార్డ్లకు 98 నామినేషన్లు
- చివరి రోజున నామినేషన్ల జోరు
- రాత్రి 8 గంటల వరకూ హడావిడి

మూడురోజుల పాటు కొనసాగిన భద్రాచలం మేజర్ గ్రామ పంచాయతీ నామినేషన్ల ప్రక్రియ శుక్రవారం ప్రశాంతంగా ముగిసింది. అయితే చివరి రోజు మాత్రం నామినేషన్ల హోరా హోరీ సాగి, రాత్రి 8 గంటల వరకూ అభ్యర్థుల రద్దీ నెలకొంది. సర్పంచ్ పదవి నుంచి వార్డ్ సభ్యుల వరకు పోటీ ఉత్కంఠను రేపుతూ, వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులతో పాటు స్వతంత్రులూ భారీగా బరిలోకి దిగారు. సర్పంచ్ పదవికి మొత్తం 11 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు.

- భద్రాచలం, (డిడి9 వార్త)

2 లో



## గెలుపు గుర్రాల కోసం కసరత్తు

- హస్తం కు పోటెత్తిన ఆశావాహులు
- పక్క ప్రణాళికతో బిఆర్ఎస్
- గ్రామాల్లో మొదలైన ఎన్నికల సందడి
- కీలకం కానున్న యువ ఓటర్లు

6 లో




# కలెక్టర్ పేరుతో కాసులు కొల్లగొట్టారు

## అనుమతులు ఉన్నాయని చెప్పి అడ్డదారుల నిర్మాణం

- గుత్తేదారులతో కుమ్మక్కై లక్షలు కాజేశారు
- చట్టాలను అపహస్యం చేస్తూ బరితెగింపు
- రిజర్వ్ ఫారెస్ట్ సాక్షిగా వృక్షాలు మాయం
- జాతీయ హరిత ట్రిబ్యునల్ ఆదేశాలు బేకాతర్
- అవినీతితో నిండిన 'అనుమతి దందా
- అడవిలోకి అక్రమ రోడ్ల విస్తరణ
- విచారణ కోరుతున్న ప్రజలు, నిమ్మకు నీరెత్తనట్టుగా అధికారులు

**మణుగూరు, డిడి9 వార్త :**
రిజర్వుడ్ ఫారెస్ట్ తొలగించి ఇసుక లారీలకు రవాణా మార్గం ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ అనుమతులు ఇచ్చారని చెప్పుకుంటున్న స్థానిక ఫారెస్టు అధికారులు ఇంతవరకు అనుమతులకు సంబంధించిన ఎటువంటి పత్రాలను మీడియాకు చూపలేదు. కాకుండా ఇసుక బినామీ కాంట్రాక్టర్ల దగ్గర నుండి సుమారు పది లక్షల వరకు డబ్బులు తీసుకుని ఫారెస్ట్ భూములను కట్టబెట్టారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. లా అండ్ ఆర్డర్ సమస్య ఉన్నందున ఫారెస్ట్ లో రహదారిలో అనుమతులకు జిల్లా కలెక్టర్ ఆదేశించినందున రహదారికి పర్మిషన్ ఇచ్చామని చెబుతున్న అధికారుల మాటలు నిజాలు కావలి తెలుస్తోంది. గతంలో ఖమ్మం జిల్లాలోని వాజేడు మండలం లోని రైతులకు సాగునీరు అందించేందుకు మోడీకుంట ప్రాజెక్టుకు ఫారెస్ట్ అనుమతులు లేవని పూర్తిగా ఆపివేశారు. అలాంటిది ఇసుక రవాణా కోసం 7 కిలోమీటర్ల మేర చెట్లను తొలగించి రహదారి విస్తీర్ణకు అనుమతులు ఎలా ఇచ్చారో అర్థం కాని పరిస్థితి నెలకొంది.

ఇదంతా ఫారెస్ట్ అధికారుల కనుసైగల్లోనే జరిగిందననే వాదన బలంగా వినిపిస్తోంది. కలెక్టర్ పేరు చెప్పి జిల్లా స్థాయి నుండి ఫారెస్ట్ డివిజన్ ఆఫీసర్ వరకు పెద్ద మొత్తంలో అవినీతి జరిగిందనే ఆరోపణలు వెల్లడవుతున్నాయి. నిజంగా అనుమతులు ఉంటే ఇంతవరకు కలెక్టర్ ఇచ్చిన ఆదేశాలను ఎందుకు బహిర్గతం చేయలేదని వాదనలు వినిపిస్తున్నాయి.

### చట్టాలను అపహస్యం చేస్తున్న అటవీశాఖ..

ఏజెన్సీ చట్టాలను తుంగలో తొక్కుతూ అటవీశాఖ మరో ఎత్తుగడకు పన్నాగం పొందింది. చట్టాలకు వక్ర భాష్యం చెబుతూ అనుమతులు ఉన్నాయంటూ అడ్డగోలు దందాకు తెరలైపోయింది. అటవీ సంరక్షణ చట్టం, 1980 నిబందనలు పక్కకు పెట్టి కొత్త అనుమతులకు ఆదేశాలు ఇస్తున్నటువంటి పరిస్థితి ఏజెన్సీలో నెలకొంది. నిబంధనల ప్రకారం అటవీ భూమిని ఇతర ఉపయోగాలకు మార్చాలంటే కేంద్ర అనుమతి తప్పనిసరి. వ్యవసాయం, పరిశ్రమలు, రోడ్లు, గృహ నిర్మాణం, గనులు మొదలైన ఏ పనికైనా అటవీ భూమిని మార్చాలంటే తప్పనిసరిగా కేంద్ర ప్రభుత్వ అనుమతి తీసుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం స్వయంగా నిర్ణయం తీసుకోవడం ఉండదు. అటవీ భూమి నరికివేత (డైవర్షన్) నియంత్రణ పెద్ద ఎత్తున చెట్లను తొలగించడానికి ప్రత్యేక అనుమతి అవసరం. ఏ ప్రైవేట్ వ్యక్తి, సంస్థ, ప్రభుత్వ శాఖ కూడా స్వతంత్రంగా చెట్లు నరికే హక్కు లేదని చట్టం చెబుతోంది. కానీ ఇక్కడ చట్టాలను పక్కకు పెట్టి అధికారులు కొత్త చూపిస్తూ అడవిని అన్యక్రాంతం చేస్తున్నారు. మూగజీవాల ప్రాణాలకు రక్షణ లేకుండా రహదారుల నిర్మాణం చేపడుతున్నారు. అటవీ ప్రాంతంలో గనుల తవ్వకం, క్వారీలు, పరిశ్రమలు, విద్యుత్ ప్రాజెక్టులు మొదలైన వాటికి లీజులు ఇవ్వడం పూర్తిగా కేంద్ర నియంత్రణలో ఉంటుంది. అయినా సరే వారిదే పై చేయిగా నడిపిస్తూ దందా సాగిస్తున్న అధికారులపై ఎటువంటి చర్యలు తీసుకోవాలో ప్రభుత్వాలకే వదిలేయాలి. జాతీయ హరిత ట్రిబ్యునల్ ఆదేశాలను పట్టించుకోకుండా ఇష్టానుసారంగా నదులలో భారీ యంత్రాలతో ఇసుకను తోడుస్తూ, ఇసుక రవాణా మార్గాలకు దారులు లేకుంటే అడవిని ధ్వంసం చేస్తూ అడ్డగోలు దందాలు చేస్తున్న వారిపై కొందరు ప్రకృతి ప్రేమికులు ఇప్పటికే హరిత ట్రిబ్యునల్ లో ఫిర్యాదులు చేయడం జరిగింది. దీంతో ఈ అడ్డగోలు మార్గాలకి అడ్డుకట్ట పడుతుందా లేక ఇదే దందా కొనసాగుతుందా వేచి చూడాలి. ప్రత్యేక కథనంతో రేపటి సంచికలో..






# భద్రాద్రి పంచాయతీలో ఎన్నికల హీట్

- ముగిసిన నామినేషన్ల పర్వం
- సర్పంచ్ రేసులో 11 మంది –20 వార్డ్లలకు 98 నామినేషన్లు
- చివరి రోజున నామినేషన్ల జోరు
- రాత్రి 8 గంటల వరకూ హడావిడి

**భద్రాచలం, నవంబర్ 29 (డిడి9 వార్త)**
మూడురోజుల పాటు కొనసాగిన భద్రాచలం మేజర్ గ్రామ పంచాయతీ నామినేషన్ల ప్రక్రియ శుక్రవారం ప్రశాంతంగా ముగిసింది. అయితే చివరి రోజు మాత్రం నామినేషన్ల హోరా హోరీ సాగి, రాత్రి 8 గంటల వరకూ అభ్యర్థుల రద్దీ నెలకొంది.

సర్పంచ్ పదవి నుంచి వార్డ్ సభ్యుల వరకు పోటీ ఉత్కంఠను రేపుతూ, వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులతో పాటు స్వతంత్రులూ భారీగా బరిలోకి దిగారు. సర్పంచ్ పదవికి మొత్తం 11 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు.-కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పూనెం కృష్ణం దొర, టీఆర్ఎస్-సీపీఎం-గోండ్వాన దండకారణ్య పార్టీ కూటమి అభ్యర్థిగా మానే రామకృష్ణ, బిజెపి-టీడీపీ-జనసేన కూటమి అభ్యర్థిగా జానవత్ హరిచంద్ర నాయక్,స్వతంత్ర అభ్యర్థులుగా పూనెం ప్రదీప్ కుమార్, మాజీ సర్పంచ్ భూక్యా శ్వేతతో పాటు మరో ఆరుగురు అభ్యర్థులు పోటీకి రంగంలోకి దిగారు. మూడురోజులలో సర్పంచ్ పదవికి మొదటి రోజు 2 నామినేషన్లు ,మూడవ రోజు 9 నామినేషన్లు మొత్తం 11 నామినేషన్ లు దాఖలు చేయడం జరిగినది. భద్రాచలం మేజర్ పంచాయతీ పరిధిలోని 20 వార్డులకు గాను మొత్తం 98 నామినేషన్లు నమోదయ్యాయి.

అత్యల్పంగా 10వ వార్డులో కేవలం 2 నామినేషన్లు వచ్చాయి.అత్యధికంగా 14వ వార్డులో 10 నామినేషన్లు దాఖలయ్యాయి. మొదటి రెండు రోజుల్లో కలిపి 28 నామినేషన్లు మాత్రమే నమోదయ్యాయి. అయితే చివరి రోజున ఒక్కరోజే 70 మంది అభ్యర్థులు నామినేషన్ల పర్వంలో పాల్గొనడం విశేషం.నామినేషన్ల దాఖలు దశ ముగిసిన నేపథ్యంలో ఇప్పుడు భద్రాచలం మేజర్ పంచాయతీ ఎన్నికల పోరు మరింత ఉత్కంఠభరితంగా మారింది. పార్టీలు, అభ్యర్థులు తమ బలాలను అంచనా వేసుకుంటూ ప్రజలను ఆకర్షించే వ్యూహాలతో ఎన్నికల రంగంలోకి దిగేందుకు సిద్ధమవుతున్నారు.

# ములుగు లో ఘనంగా దీక్ష దివాస్

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో' అనే నినాదంతో 2009 నవంబర్ 29న ప్రారంభించిన ఆమరణ దీక్ష, ఉద్యమ గతిని మలుపు తిప్పిందని. సరికొత్త చరిత్రకు నాంది పలికిందని తెలంగాణ ఏర్పాటుకు బాటలు వేసింది కెసిఆర్ నని టిఆర్ఎస్ పార్టీ ములుగు పట్టణ అధ్యక్షుడు చెన్న విజయ్ తెలిపారు.



ములుగు జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ములుగు పట్టణ అధ్యక్షుడు చెన్న విజయ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలిసి దీక్ష దివస్ కార్య క్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమం అనంతరం తెలంగాణ ఉద్యమకారులను శాలువ తో సన్మానం చేశారు. ఈ సంద ర్భంగా ములుగు పట్టణ అధ్యక్షుడు చెన్న విజయ్ మాట్లాడుతూ రానే రాదు, కానే కాదు' అన్న ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటును సబ్బండ వర్గాలను ఏకం చేసి సుసాధ్యం చేసి చూపిన ఘన చరిత కేసిఆర్ ది నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష సాధనకు అలుపెరగని పోరాటం చేసిన చరిత్ర కేసీఆర్ ది పదవులే కాదు, తెలంగాణ కోసం ప్రాణాలు సైతం త్యాగం చేసేందుకు సిద్ధపడ్డ ధీరత్వం కేసీఆర్ ది తెలంగాణ అజరామర చరిత్రకు వీరోచిత సంతకం కేసీఆర్. నాలుగు కోట్ల ప్రజల్లో మార్మోగే 'జై తెలంగాణ' అనే రణ నినాదం కేసీఆర్. నవంబర్ 29న కేసీఆర్ దీక్ష లేకుండా డిసెంబర్ 9 ప్రకటన లేదు. డిసెంబర్ 9 ప్రకటన లేకుండా తెలంగాణ రాష్ట్రం లేదు. దశాబ్దాల పోరాటంతోనే తెలంగాణ సిద్ధించింది తప్ప పాలకుల దయాదాక్షిణ్యాలతో కాదన్నది అక్షర సత్యం. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కారణమైన కెసిఆర్ దీక్షా కాలం ఉద్యమ జ్ఞాపకాలు నా గుండెలో పదిలంగా ఉన్నాయి. జై తెలంగాణ అని నినదీస్తున్నాయి. తెలంగాణ స్ఫూర్తిని నిత్యం రగిలిస్తున్నాయి. ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద నాయక్, గరిగే రఘు, ఉద్యమకారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ దళితులపై జరుగుతున్న అన్యాయాన్ని ఇక భరించము

- **ఏజెన్సీ దళితులకు హక్కులు వెంటనే వర్తింపచేయాలి**
- **లేదంటే రాష్ట్రవ్యాప్తంగా మహా ఉద్యమం**
- **సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, ఏజెన్సీ షెడ్యూల్ కులాల హక్కుల పోరాట ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ మార్షల్ దుర్గం నగేష్ హెచ్చరిక**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ఏజెన్సీ ప్రాంతాల్లో పుట్టి పెరిగి, నేల-నీటి హక్కులతో జీవిస్తున్న దళితులను ప్రభుత్వాలు పదే పదే మోసగించడం ఇక సహించబోమని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు,ఏజెన్సీ షెడ్యూల్ కులాల హక్కుల పోరాట ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ మార్షల్ దుర్గం నగేష్ శనివారం ఒక ప్రకటనలో తీవ్రంగా హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "దళితులు ఏజెన్సీలో పుట్టలేదా? ఇళ్లు కట్టలేదా? భూములు సాగు చేయలేదా? తరతరాలుగా అక్కడే ఉన్నా, ప్రభుత్వం మాత్రం హక్కుల విషయంలో వారిని బానిసలుగా చూస్తోంది. ఇది క్రూరమైన అన్యాయం. వెంటనే ఏజెన్సీ హక్కులు వర్తింపచేయాలి!" అని డిమాండ్ చేశారు.

దేశంలో పుట్టిన ప్రతి పౌరునికి కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు నివసించే హక్కు, కూడు, గుడ్డ విద్య ,వైద్య ,ఉపాధి మొదలైన మౌలిక సదుపాయాలు కల్పించమని రాజ్యాంగం చెప్తుంటే ఈ ప్రభుత్వాలు, పాలకులు ఏజెన్సీ దళితులకు హక్కులు కల్పించకుండా అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు.



2018లో సుప్రీంకోర్టు కూడా దీనిపై స్పష్టతనిచ్చింది. అయినప్పటికీ, ప్రస్తుతం రాష్ట్రంలో వివిధ రంగాల్లో అమల్లో ఉన్న విధానాల్లో అన్యాయాలు జరుగుతున్నాయి. ప్రభుత్వం వెంటనే సరిదిద్దాలి"అని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని విద్య, ఉద్యోగాలు, సంక్షేమ పథకాల అమలులో అనుసరించాల్సిన సమానత్వ సూత్రాన్ని పక్కనపెడితే సామాజిక న్యాయం దెబ్బతింటుందని ఆయన హెచ్చరించారు. ఎస్సీ/ ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయడం, నిలిపివేతకు గురైన సంక్షేమ పథకాలను పునరుద్ధరించడం, గిరిజన వలస సమస్యలు, డీల్లీషన్ కేసులు వంటి అంశాలపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టి తగు పోరాటాలను ప్రారంభించనున్నట్లు మార్షల్ నగేష్ వెల్లడించారు. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే కొత్తగూడెం నుంచీ ఆదిలాబాద్ వరకూ రాష్ట్రాన్ని కుదిపే మహా ఉద్యమం ప్రారంభిస్తాము." అని ఘాటుగా హెచ్చరించారు. దళితులకు ఏజెన్సీ భూములపై హక్కులు, గిరిజన ప్రాంతాల్లో రక్షణ చట్టాలు సమానంగా వర్తింపచేయడం, రిజర్వేషన్లు, అభివృద్ధి నిధులు, ప్రత్యేక పథకాలు అందించకపోతే మౌనం మానేసి భారీ పోరాటం తప్పదని ఆయన స్పష్టం చేశారు.

# ఆనంతారం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన గ్రాడ్యుయేట్ యువతి పాయం కృష్ణవేణి

**కరకగూడెం నవంబర్ 30 డిడి 9 వార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం అనంతారం గ్రామపంచాయతీ లో బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేశారు. కరకగూడెం మండలంలోని సమత్ మోతే పంచాయతీలో గల గొల్లగూడెం గ్రామంలో ఎనిమిది పంచాయతీలకు నామినేషన్ల స్వీకరణ జరిగింది బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పార్టీ శ్రేణుల మధ్య అత్యంత కోలాహలంగా ఎనిమిది మంది వార్డు సభ్యులతో కలిసి నామినేషన్ వేశారు గ్రామంలో చదువుకున్న యువతిగా పంచాయతీలోని సమస్యలను ముఖ్యంగా పంచాయతీ కార్యాలయం ఏర్పాటుకు కృషి చేస్తానని ఇంకా గ్రామంలోని సమస్యలను పరిష్కరించ గలనని అన్నారు యువ నాయకుడు మాజీ ఎమ్మెల్యే రేగా నాయకత్వంలో మా యొక్క పంచాయతీలోని కొత్తూరు, ముత్తారం మరియు అనంతారం గ్రామాలను



అభివృద్ధి పదంలో నడిపిస్తానని వాగ్దానం చేశారు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కొమ్మ సత్యనారాయణ అత్తే నాగేశ్వరరావు అత్తే సత్యనారాయణ కొమ్మ ప్రసాద్ పసునూరి అంజయ్య బత్తిని సీతయ్య అత్తే ముకుందరావు పాయం కృష్ణ బోండ్ల ప్రభాకర్ మొగిలిపువ్వు వెంకన్న అత్తే సుధాకర్ సలుగు బిక్షపతి జట్ల నరేష్ ఇంకా పార్టీ కార్యకర్తల సమక్షంలో ఘనంగా నామినేషన్ వేశారు



# ఏజెన్సీ లో అనాదిగా కల్లు గీత వృత్తి చేస్తున్నా గీత కార్మికుల పట్ల ప్రభుత్వనిర్లక్ష్యం తగదు

- **తక్షణమే సోసైటీ లను పునరుద్ధరణ చేయాలి:**
- **కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర 4 వ మహాసభ లో రాష్ట్ర కమిటీ సభ్యులు గుండెబోయిన రవిగౌడ్ బుర్ర శ్రీనివాస్ గౌడ్**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగుజిల్లా లో కల్లు గీత సోసైటీ లను ఏజెన్సీ పేరుతో గత 25 సంవత్సరాలనుండి రద్దు చేయడం వలన అక్కడ గీత వృత్తి చేస్తున్నా గీత కార్మికుల కు ఎటువంటి సంక్షేమ పథకాలు అందక అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు. తాటి చెట్ల పైనుండి పడిన ఎటువంటి ఎక్స్ గ్రేషియా అందటం లేదని అలాగే 50 సంవత్సరాలు నిండిన వారికీ వృత్తి పింఛన్ కూడ అందటం లేదని అన్నారు. గత ప్రభుత్వం లో ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మాట్లాడిన మాటలు ఇప్పుడు అమలు చేయాలనీ అన్నారు. ఈ ఏజెన్సీ సమస్య ను ప్రభుత్వం ఇప్పటికైనా పరిష్కారం చేయకపోతే రాష్ట్ర మహా సభ ల స్ఫూర్తితో ఉద్యమాలకు సిద్ధం అవుతామని అన్నారు.

# ద్విచక్ర వాహనం ఢీకొని మహిళకు గాయాలు

**బోనకల్,నవంబరు 29,(డీడీ9 వార్త):**



మండల పరిధిలో నారాయణపురం గ్రామానికి చెందిన గోవర్రాజు జయమ్మ(58) తన కూతురైన కరుణ ద్విచక్ర వాహనం పై వెళుతుండగా ప్రమాదవశాత్తు వెనుక నుండి మరొక ద్విచక్ర వాహనం ఢీకొనగా తలకు తీవ్ర గాయాలయ్యాయి, స్థానికుల సమాచారంతో 108 సిబ్బంది అక్కడికి చేరుకుని ప్రథమ చికిత్స అందించి ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



# జిల్లా జడ్జ్ ను మర్యాద పూర్వకంగా కలిసిన ఎస్పీ

**భూపాలపల్లి నవంబర్ 29 ( డిడి 9వార్త )**

భూపాలపల్లి జిల్లాఎస్పీగా నూతనంగా నియమితు లైనటువంటి సిరిశెట్టి సంకీర్త్ శనివారం నాడు జిల్లా ప్రధాన న్యాయమూర్తి సిహెచ్ రమేష్ బాబు, సీనియర్ సివిల్ జడ్జి ఏ నాగరాజ్ ను శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. పోలీసు, న్యాయ సంబంధమైన వివిధ అంశాలపై జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్పీ కి పలు సూచనలు చేశారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**బోనకల్,నవంబరు29,(డీడీ9 వార్త):**

మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి నయారా బంక్ సమీపంలో లారీ ఢీకొని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన ద్విచక్ర వాహనదారుడు ధామాల రాకేష్(32) మృతి చెందాడు, రాకేష్ నాయరా బంక్ లో పెట్రోల్ పోసుకొని తిరిగి వస్తున్న క్రమంలో ప్రమాదశత్తు లారీ ఢీకొని మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.



## మేడారానికి జాతీయ హోదా ఇవ్వలేం..?!!

- **ఉమ్మడి వరంగల్ జిల్లాల పర్య టనలో కిషన్ రెడ్డి**
- **కేంద్రమంత్రి మాటలతోమగ్గున్న ఏజెన్సీ**
- **నిధులు ఇస్తాం జాతీయహోద ఇవ్వననడం హాస్యాస్పదం,,**
- **బగ్గుమన్న గిరిజన సంఘాలు, ప్రజాసంఘాలు..**

**ఏటూరునాగారం క్రైం**
**నవంబర్ 29( డిడి9 వార్త)**

ప్రపంచంలోనె రెండోకుంభ మేళగ మేడారంపేరుగాంచింది అటువంటిజాతరకు జాతీయ హోదను ఇవ్వమని కిషన్ రెడ్డి వెల్లడించడం సర్వత్రనిరసనలు వెలువెత్తుతున్నాయి,

శనివారం ఉమ్మిడివరంగల్ ,కాజీపేటలో కేంద్రమంత్రిపర్యటించారు, ఈసందర్భంగా ఆయనప్రసంగంలో మేడారం జాతర విషయం తీయడం జాతీయహోదాను ఇవ్వమని అనడం ఏమిటి? అని గిరిజనసంఘాలు మగ్గుమంటున్నాయి, ఆయన ఇంట్లోనుంచి ఇస్తున్నారా చట్టపరంగా మేడారం జాతర ప్రపంచంలోనె పేరుగాంచింది. ఏ జి సి జిల్లాను దుగ్గి చిరంజీవి శనివారం విలేకర్లతొ ఈవిషయంపై మాట్లాడారు. గిరిజనజాతర అయినందున రాజ్యాంగంలొ పొందుపరచిన విధంగా రావలసిన నిధులు ఇవ్వాల్సిందె అన్నారు, అంతెకాని మేము ఇవ్వమని చెప్పితె ఎవరు ఊరుకునేది ఉండదన్నారు, మేడారానికి నిధులు ఇచ్చిజాతరకు వస్తామని పర్యటనలో వెల్లడించడం హస్యాస్పదంగా ఉందన్నారు, మేడారానికి రావలసిన నిధులను తప్పకుండా చెల్లించవలసిందె అన్నారు. ఇప్పటికైన కిషన్ రెడ్డి పునరాలొచన చేసుకుంటె మంచిదన్నారు. స్వాతంత్రభారత దేశంలొ కీర్తించబడి యావత్ ప్రజలు భక్తితొ సమ్మక్క సారలమ్మ వరాలిచ్చె వరాలతల్లికి మొక్కులను సమర్పించుకుంటున్నారన్నారు ప్రపంచవ్యాప్తంగా దేశ ,విదేశాల నుంచి మేధావులు ప్రపోసర్లు, విద్యావేత్తలు, ప్రముఖులు మేడారం వస్తున్నారు దేవతలను దర్శించుకుని హుండీల్లొ ఆ దేశడాలర్లు రూబుల్స్, బంగారునాణేలు వెస్తున్నారని తెలిపారు. వచ్చేసమయంలొ దేవతల చల్లనిచూపుతొ అదేవస్తుందన్నారు.

## స్థానిక ఎన్నికల్లో గులాబీ జెండా విజయం తథ్యం

- **మండల పార్టీ అధ్యక్షులు రమణా రెడ్డి**
- **జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మెన్ గోవింద్ నాయక్**



**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

రాబోయే స్థానిక ఎన్నికలో తెలంగాణ రాష్ట్రము అంతట భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థులు విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాష్ట్రం అంతట పాలన అస్తవ్యస్తంగా తయారైందని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని రాష్ట్ర ప్రజలందరూ మరల రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం రావాలని కెసిఆర్ పాలన రాష్ట్రానికి శ్రీరామరక్ష అని ఈ సందర్భంగా అన్నారు. స్థానిక ఎన్నికల సన్నాహాక నిర్వహణ సమావేశంలో భాగంగా ఈరోజు మండలంలోని నారాయణగిరి పల్లె గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కోరే రాజబాబు అధ్యక్షతన జరిగిన సమావేశానికి హాజరైన జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్ పోరిక గోవింద్ నాయక్, మండల పార్టీ లింగాల రమణా రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో మండలంలోని అనేక స్థానాలలో పార్టీ విజయం సాధించిందని గతంలో జడ్పిటిసి,ఎంపీటీసీ,ఎంపీపీ సైతం మరియు సర్పంచులు మరియు వార్డు సభ్యులను సైతం అధిక స్థానంలో గెలుచుకున్నామని మళ్లీ ఇప్పుడు కూడా జరగబోయే స్థానిక ఎన్నికల్లో అధిక సంఖ్యలో పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలని అన్నారు. గ్రామంలో పార్టీ ఎంతో బలంగా ఉంది అని పార్టీ కోసం కష్టపడి వారందరికీ రాబోయే రోజుల్లో పార్టీ సుముచిత స్థానం కల్పిస్తుందని అందరికీ పార్టీలో తగిన విధంగా ప్రాధాన్యం కల్పిస్తామని తెలియజేసి గ్రామానికి చెందిన కోరే జ్యోతి ని సర్పంచ్ అభ్యర్థి గా ప్రకటిస్తూ గ్రామ పార్టీ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదిస్తూ కోరే జ్యోతి ని పార్టీ అభ్యర్థిగా ప్రకటిస్తూ రాబోయే స్థానిక ఎన్నికల్లో కోరే జ్యోతి ని సర్పంచి గా మరియు పార్టీ బలపరిచిన 8 మంది వార్డు సభ్యులను అధిక మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కోరే రాజబాబు, రౌతు విజేందర్ రెడ్డి,అలి మియా,నరికే రాజ్ కుమార్, కోరే రవి,సిలువేరు సారంగపాణి,జూపాక శంకర్, మున్ను,చిలువేరు కార్తీక్ ఓదేలు,నితిన్,పొన్నాల సుమన్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## దళితవాడ పై దయ చూపండని వినతి పత్రం సమర్పించిన
## దళిత నేత ఇరికిల్ల పద్మ శంకర్ మాజీ సర్పంచ్, ఎంపీటీసీ

**(డి డి 9 వార్త ):**
**నవంబర్ 29**

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం లింగాపూర్ గ్రామం, గ్రామంలో మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా వచ్చినటువంటి అధికారులకు దళిత కాలనీ సమస్య పై అంతర్గాం రెవెన్యూ గిర్ధవార్ అధికారి శ్రీమన్ కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా దళిత నేత మాజీ సర్పంచ్,ఎంపీటీసీ ఇరికిల పద్మ శంకర్ మాట్లాడుతూ గత కొద్ది సంవత్సరాల క్రితం ఓసిపి ఫోర్ మేడిపల్లి సింగరేణి కంపెనీ మా దళిత భూములను తీసుకొని మాకు ఓసిపి ఫోర్ పనులు జరిగే సమయంలో బాంబు బ్లాస్టింగ్, ఇతర పనులు నిమిత్తం మా కాలనీకి ఎలాంటి ముబ్బు జరగకుండా, ఇబ్బందులు ఎదుర్కోకుండా తక్షణమే మా కాలనీ సురక్షితమైన ప్రాంతానికి చేరుస్తామని ఎన్నో మార్లు అధికారులు హామీ ఇవ్వడం జరిగింది. అలాగే మాకు వచ్చే ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీకి సంబంధించిన డబ్బులు ఇస్తానని ఎందరో అధికారులు ఎన్నో మార్లు హామీ ఇవ్వడం జరిగింది. ఇప్పటికీ మాకు ఎలాంటి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అందించలేదు. అలాగే మా దళిత వాడకు గ్రామ శివారులో 132 సర్వే నంబర్ గల ప్రభుత్వ భూమిని ప్రభుత్వం దళితవాడ కోసం కేటాయించడం జరిగింది. కానీ ఇప్పటివరకు ఆ భూమిని మాకు ప్రభుత్వం పట్టాలు ఇవ్వలేదు,మా కాలనీ దళిత వాడకు సంబంధిత భూమి అని ఎలాంటి పత్రం కూడా అప్పగించలేదు. కావున తక్షణమే మా దళితవాడపై దయచూపి, మామొర విన్నవించి ఇండ్ల స్థలాల కోసం భూమిని కేటాయించాలని సంబంధిత అధికారికి దళిత కాలనీ ప్రజలం అంతర్గాం రెవెన్యూ గిర్ధవార్ అధికారి శ్రీమాన్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని లింగాపూర్ గ్రామానికి చెందిన దళిత నేత మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ ఇరికిల్ల పద్మశంకరయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత నేత, మాజీ సర్పంచ్, ఎంపీటీసీ ఇరికిల్ల పద్మ శంకరయ్య, అంతర్గాం రెవెన్యూ గిర్ధవార్ శ్రీమన్, వీఆర్వో శంకర్, దళితవాడ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కూనవరం గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గా శ్రీమతి ఏనిక. శ్వేత నామినేషన్..

**మణుగూరు.నవంబర్29**
**(డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం,కూనవరం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి గా అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఏనిక.బాలకృష్ణ (బాలు)సతీమణి శ్రీమతి శ్వేత శనివారం నాడు తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున ర్యాలీ గా తరలివచ్చి మహిళా నేతృత్వానికి తమ మద్దతు తెలిపారు.

ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి శ్రీమతి శ్వేత మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధిలో పారదర్శక పాలన అందించి, యువత కోసం ఉపాధి అవకాశాలు మరియు మహిళా సాధికారత వంటి అంశాలను ప్రధాన అజెండా గా తీసుకుని, అందరి సహాయ సహకారాలతో ముందుకు సాగుతామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సుబ్బారెడ్డి,బల్లెం.



సురేష్, ముసలి.శ్రీను, ఎనిక.మంగతాయారు,మడకం.రమేష్,గౌరె.ప్రశాంత్, ఏనిక. దినేష్, ఏనిక. శ్రీను తదితరులు పాల్గొనడం జరిగింది.





# అక్షరమే ఆయుధం..జ్ఞానమే అసలైన శక్తి..

- ఎంబీబీఎస్ డాక్టర్ షేక్ మస్తాన్ హుస్సేన్
- విద్యతోనే సమాజానికి వెలుగులు
- ప్రాణిక్ హీలింగ్ ఫౌండేషన్ సేవలు స్ఫూర్తిదాయకం
- విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్,స్టేషనరీ అందజేత

**పినపాక / కరకగూడెం (డి డి 9 వార్త )**

విద్య అనేది కేవలం అక్షరజ్ఞానాన్ని అందించే సాధనం మాత్రమే కాదని సమాజంలో నెలకొన్న చీకటిని తొలగించి, వెలుగులు నింపే శక్తిమంతమైన ఆయుధమని ఎంబీబీఎస్ డాక్టర్ షేక్ మస్తాన్ హుస్సేన్ పేర్కొన్నారు.ఈ మేరకు ఆయన శనివారం 'ప్రాణిక్ హీలింగ్ ఫౌండేషన్ ఆఫ్ సికింద్రాబాద్'సభ్యులు,కరకగూడెం గ్రామీణ వైద్యులు షేక్ సోందుపాషా ఆధ్వర్యంలో కరకగూడెం మండలంలోని పడిగాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని సుమారు 50 మంది విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగ్స్ మరియు స్టేషనరీని అందజేసారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..నేటి బాలలే రేపటి పౌరులు అని,వారి భవిష్యత్తును తీర్చిదిద్దడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు,స్వచ్ఛంద సంస్థల పాత్ర ఎంతో కీలకమైనదని ఉద్ఘాటించారు.కేవలం అక్షరాలు నేర్చుకోవడమే కాకుండా,విద్యార్థులు నైతిక విలువలు,సామాజిక బాధ్యత పెంపొందించుకోవాలని సూచించారు. అలాగే ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి,మానసిక శారీరక ఆరోగ్యం ఎంత ముఖ్యమో, ప్రాణిక్ హీలింగ్ ఫౌండేషన్ అందిస్తున్న సేవలు కూడా అంతే విలువైనవని కొనియాడారు.ఈ ఫౌండేషన్ చేపట్టిన ఈ విద్యాసామగ్రి పంపిణీ కార్యక్రమం,విద్యార్థులు ఎటువంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా పాఠశాలకు వెళ్లడానికి తోడ్పడుతుందని,ఇది నిజమైన సామాజిక సేవకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.అనంతరం ఫౌండేషన్ సభ్యులు సోందుపాషా మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో తమ ఫౌండేషన్ తరపున మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతామని హామీ ఇచ్చారు.ఫౌండేషన్ సభ్యులు షేక్ వసీం అక్రం,గ్రామస్థులు స్వామి,లక్ష్మీ పాల్గొన్నారు.



## అంగన్వాడి కేంద్రంలో ప్రీస్కూల్ పిల్లలకు పుట్టినరోజు వేడుకలు నిర్వహించిన అంగన్వాడి టీచర్ పెండ్యాల విమల

**అంతర్గాం పాలకుర్తి రిపోర్టర్ (డిడి 9 వార్త), నవంబర్ 29**

పెద్దపల్లి జిల్లా అంతర్గం మండలం మురుమూరు గ్రామంలోని ఆదర్శ మోడల్ అంగన్వాడి కేంద్రంలో ప్రీస్కూల్ పిల్లలకు టీచర్ పెండ్యాల విమల పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా టీచర్ పెండ్యాల విమల మాట్లాడుతూ మా అంగన్వాడి కేంద్రంలోకి వచ్చేటువంటి ప్రీస్కూల్ పిల్లలకు ఎవరికైనా మా పిల్లల మధ్యలో పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం జరుగుతుంది. దీనిలో భాగంగానే ప్రీ స్కూల్ పిల్లలు ముగ్గురివి ఒకేసారి పుట్టినరోజు కావడం వలన ఆ ముగ్గురు పిల్లలకు కొత్త డ్రెస్సులు, కేకు తెచ్చి పిల్లలు వారి తల్లుల మధ్య కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం జరిగింది. అనంతరం ప్రీ స్కూల్ పిల్లలు, తల్లులు, గర్భిణీలు, బాలింతలకు స్వీట్స్ పంపిణీ చేయడం జరిగిందని టీచర్ పెండ్యాల విమల తెలిపారు. ఈ కార్యక్రమంలో టీచర్ పెండ్యాల విమల, సూపర్వైజర్ అంజలి, అంగన్వాడి టీచర్స్, కమిటీ సభ్యులు,తల్లులు, గర్భిణీలు, బాలింతలు, ప్రీస్కూల్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# 30న ములుగులో ప్రతిఘటనోద్యమ అమరవీరుల వర్ధంతి సభను జయప్రదం చేయండి

- అమరవీరుల ఆశయాలను ఎత్తి పడదాం
- తెలంగాణ రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రసాదన్న



**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

30న ఆదివారం ములుగులో జరగనున్న గోదావరిలోయ ప్రతిఘటనోధ్యమ అమరవీరుల వర్ధంతి సభను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు కూలీ సంఘం ఏఐకేఎంకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు ప్రసాదన్న పిలుపునిచ్చారు.

శనివారం ములుగు సిపిఐ(ఎంఎల్) కార్యాలయంలో పల్లెబోయిన స్వామి అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.

కొందరి మరణం హిమాలయాలకంటే ఉన్నతమైనదని, తరిమెల నాగిరెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు, కొల్లా వెంకయ్య, చంద్ర పుల్లారెడ్డి, పొట్ల రామనర్సయ్య, నీలం రామచంద్రయ్య తదితరులు ఆ కోవలోకి వస్తారని పేర్కొన్నారు. వారు చే బూనిన విప్లవ పతాకను ఎత్తి పడుతూ.. నిస్వార్ధంగా సమాజంలో దోపిడీ, పీడన పోవాలని, భూమి, భుక్తి, దేశ విముక్తి కోసం, పీడిత, తాడిత ప్రజలకు అండగా ఉంటూ తుది శ్వాస వరకు పనిచేస్తూ గోదావరి లోయ ప్రతిఘటన పోరాటంలో ప్రాణాలర్పించిన సామ అంతిరెడ్డి, పూలక్క, కొండన్న, మధుసూదన్ రాజ్, మండ్ల సుబ్బారెడ్డి, వినోదన్న, దాట్ల వెంకట రామరాజు, ముత్తెబోయిన వెంకట్రామయ్య, దామోదర్(వనం నారాయణ) రామన్న గౌడ్, సోమాచారి, భూపతన్న, సురేష్, మధు, అశోక్, రంగన్న, భూరెడ్డి కృష్ణారెడ్డి (జనార్ధన్) సోయం కన్నయ్య, నరసయ్య, మురళి, అవిలి రంభక్క, బొమ్మిడి సమ్మయ్య(జనార్ధన్), చక్రపాణి, గౌరన్న, భారతక్క తదితర గోదావరిలోయ ప్రతిఘటనోద్యమ అమరవీరులను స్మరిస్తూ సభ జరుపుతున్నట్లు తెలిపారు.

ఆయినిడిసి, బాయినిడిసి, పీడిత ప్రజల కోసం పని చేస్తూ అమరులైన వారి త్యాగాలు వెలకట్టలేనివని అన్నారు. గత ఆరు దశాబ్దాల ఉద్యమంలో వేలాది వీరులు తమ అమూల్యమైన ప్రాణాలను ప్రజల కోసం అర్పించారని, సర్వస్వాన్ని ధారపోసి కష్టాలను, నష్టాలను భరిస్తూ తుది శ్వాస వరకు తాము నమ్మిన ఆశయాల కోసం దృఢంగా నిలిచి పోరాడారని అలాంటి వారి మహోన్నతమైన ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాల్సిన బాధ్యత మనపై ఉందని కొనియాడారు. నేడు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఫాసిస్టు విధానాలు కొనసాగిస్తూ, కార్పొరేట్ పెట్టుబడిదారీ విధానం అమలులో భాగంగా ఎక్కడ చూసినా మైనింగ్, ఇరిగేషన్, ఖనిజాల వెలికితీత వంటి వివిధ రకాల అభివృద్ధి పేరుతో ప్రజలను నిర్వాసితులుగా మార్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

కార్పొరేట్ విధానంలో భూమి కూడా సరుకుగా మారిపోయిందని,వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ రైతాంగాన్ని పెట్టుబడిదారీ వర్గాలు పీల్చి పిప్పి చేస్తున్నాయని, రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

నిత్యవసర సరుకుల ధరలు పేద, మధ్యతరగతి వర్గాలకు భారంగా తయారయ్యాయని, పాలక వర్గాలు వర్గాలు పేదలకు కూడు,గుడ్డ, నీడ కల్పించలేకపోయాయని, పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉత్పత్తి వనరులపై హక్కు కోసం అమరవీరుల స్ఫూర్తితో పోరాడాలని, ఆదివారం ములుగులో జరగనున్న అమరవీరుల వర్ధంతి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతుకూలీ సంఘం ఏఐకేఎంకేఎస్ ములుగు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బానోత్ నరసింహ, పల్లెబోయిన స్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు మాట్ల కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.



## భద్రాచలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా స్వతంత్ర అభ్యర్థి పూనెం ప్రదీప్ కుమార్

- ఎన్నికల బరిలో దిగిన సర్పంచ్ అభ్యర్థి నామినేషన్ పత్రాల సమర్పణ
- వ్యక్తిగత గెలుపు కాదు, పట్టణ ఆశయాల విజయంగా భావిస్తున్నా
- మౌలిక వసతులు, పారిశుధ్యం, ముంపు నివారణకు ప్రథమ ప్రాధాన్యం

**భద్రాచలం, నవంబర్ 29 (డిడి9 వార్త)**

భద్రాచలం గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న పూనెం ప్రదీప్ కుమార్ శుక్రవారం నాడు తమ నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భద్రాచలం నిజమైన అభివృద్ధి కోసం ప్రజలు తమకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు. తమ విజయాన్ని కేవలం వ్యక్తిగత గెలుపుగా కాకుండా, పట్టణ అభివృద్ధికి మరియు ప్రజల ఆశయాలకు ప్రతీకగా భావిస్తున్నానని ప్రదీప్ కుమార్ స్పష్టం చేశారు. భద్రాచలంలో ప్రధానంగా పరిష్కారం కావాల్సిన సమస్యలను గుర్తించి, వాటిపై ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగుతానని హామీ ఇచ్చారు. పట్టణంలోని అన్ని కాలనీలలో మౌలిక సౌకర్యాల కల్పన, మెరుగైన పారిశుద్ధ్యం, కాలువల విస్తరణ, రహదారుల మరమ్మతులు, మరియు ముఖ్యంగా ముంపు నివారణ చర్యల వంటి అంశాలను ప్రథమ ప్రాధాన్యాలుగా తీసుకుంటానని ఆయన ప్రకటించారు. "పార్టీలకతీతంగా, ప్రజలే నా బలం. వారి నమ్మకమే నన్ను విజయం దిశగా నడిపిస్తుంది"అని పూనెం ప్రదీప్ కుమార్ పేర్కొన్నారు. ఎవరి రాజకీయ ఒత్తిడులు గానీ, స్వార్థాలు గానీ లేకుండా నిస్వార్థ సేవ అందించడమే తన ఏకైక లక్ష్యమని తేల్చి చెప్పారు. ఈ నామినేషన్ రామారావు గుప్తా, గుమ్మలూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



# కుటుంబానికి సమయం కేటాయించాలి

- **సమాజ రక్షణలో అహర్నిశలు పనిచేసిన పోలీసులకు సీపీ అంబర్ కిషోర్ ఘన సత్కారం**

**పెద్దపల్లి బ్యూరో, నవంబర్ 29 (డిడి9 వార్త):**

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ... పోలీసులు సమాజ క్షేమం కోసం కుటుంబాన్ని కూడా పక్కనబెట్టి విధులు నిర్వర్తించే వర్గం" అని పేర్కొన్నారు. రామగుండం కమిషనరేట్ లో సుదీర్ఘ కాలం సేవలందించి ఉద్యోగవిరమణ చేసిన ఏఆర్ ఆర్ఎస్ఐ ఫారికొద్దిన్, అర్మ్డ్ బెల్లంపల్లి అధికారులను సీపీ ఘనంగా సత్కరించారు. విరమణ పొందిన అధికారులు సేవా కాలంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొని, శాంతిభద్రతల కోసం ప్రాణాలపైనా ప్రమాదం తీసుకున్నారని సీపీ ప్రశంసించారు. ఇకపై కుటుంబానికి సమయం కేటాయిస్తూ ఆరోగ్యం కోసం యోగా, వ్యాయామం కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఇతర అధికారులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అశ్వాపురంలో కాంగ్రెస్ నామినేషన్ల జోరు

**నవంబర్ 29, అశ్వాపురం (డిడి9 వార్త )**



పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆశీస్సులతో, అశ్వాపురం గ్రామ పంచాయతీ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థి కలేటి వీరయ్యతో పాటు వార్డు అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారికి సమర్పించారు. నవంబర్ 29 శనివారం నాడు అశ్వాపురంలో నామినేషన్ల దాఖలు ప్రక్రియ ఉత్సాహంగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అభ్యర్థులకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య నేతృత్వం వహించారు. సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు, మట్టా వీరభద్రారెడ్డి, గొల్లపల్లి నరేష్, హర్ష నాయక్, కోలా శశికాంత్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని అభ్యర్థులకు మద్దతు తెలిపారు.

# కూనవరం మేజర్ గ్రామపంచాయతీ బి ఆర్ ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గా నామినేషన్ వేసిన సకిని అశ్విని..

**మణుగూరు.నవంబర్29, (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లోని కూనవరం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి గా బి ఆర్ ఎస్ నాయకుడు మాజీ ఏ ఎం సి డైరెక్టర్ సకిని బాబురావు సతీమణి శ్రీమతి సకిని అశ్విని ఈరోజు తమ నామినేషన్ పత్రాలను సమర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. నిత్యం గ్రామాల్లో పర్యటిస్తూ.. ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుంటూ అన్ని వర్గాల వారినీ కలుపుకుని ముందుకు సాగుతూ పంచాయతీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో టి జి బి కె ఎస్ నాయకులు ఊకంటి ప్రభాకర్, బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కుంట లక్ష్మణ్,కలగూర శంకర్,కాటబోయిన సుజాత, మడి వీరన్నబాబు, మరియు మాజీ ఏ ఎం సి డైరెక్టర్ సకిని బాబురావు తదితరులు పాల్గొన్నారు.



# సమ్మక్క సారక్కల ఆడబిడ్డ ఆదివాసి లక్ష్మీదేవరలకు విడిది కేంద్రాలు ఏర్పాటు చేయాలి

- **ఆదివాసీ నాయక పోడ్ దెబ్బ వ్యవస్థాపక అధ్యక్షులు దబ్బా సుధాకర్ నాయక పోడ్,**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**



ములుగు జిల్లా వెంకటాపూర్ (రామప్ప) మండల కేంద్రంలో సమ్మక్క సారలమ్మల ఆదివాసీ అస్తిత్వ పోరాట అమర వీరవనితలైన సమ్మక్క సారలమ్మల ఆడబిడ్డ అయిన ఆదివాసీ లక్ష్మీదేవర గుడారపు పండగ కార్యక్రమంలోనకు ముఖ్య అతిథులు, అతిథులుగా హాజరైన .. నాయక పోడ్ దెబ్బ వ్యవస్థాపక అధ్యక్షులు దబ్బా సుధాకర్ నాయక పోడ్, నాయక పోడ్ దెబ్బ వ్యవస్థాపక నిర్మాణ కోఆర్డినేటర్ దళితరత్న నెమలి నర్సన్నమాదిగ హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... ప్రపంచంలో ఏ జాతికి లేనటువంటి ఆచార సంప్రదాయ సంస్కృతి ఆదివాసీలలో నాయకపోడ్ లకు అపారమైనటువంటి అస్తిత్వం ఉందని అందులో భాగమే ప్రత్యక్షంగా నాయక పోడ్ తెగలకు అస్తిత్వ సంస్కృతి సంప్రదాయమైన పండుగలలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో లక్ష్మీదేవర, ఘట్టమ్మ తల్లి పాండవులుగా ఖమ్మం జిల్లాలో కుర్రాజుల జాతరగా ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో భీమన్న గజాలుగా ఎన్నో రకాల నృత్యాలు గల సంస్కృతి ఈ దేశంలో ఆదివాసులు ఎక్కువ సంస్కృతి సంప్రదాయాలు నాయక పోడ్ లకే ఉందని అట్టి సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మన ఆదివాసీలలో ముఖ్యముగా నాయక పోడ్ లందరం చైతన్యమై రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల లతో మన అభివృద్ధి నిధుల సమీకరణ సంప్రదాయాల పరిరక్షణ జనాభాలకు అనుగుణంగా దేశ రాష్ట్ర జనాభాలో మన జాతి అన్ని రంగాలలో అభివృద్ధి చెందడం కోసం మన వాటా మనకు దక్కేంతవరకు ఉద్యమించాల్సిన బాధ్యత నాయక పోడ్ తెగ లో ఉన్నటువంటి ప్రతి ఆదివాసి బిడ్డ ఉద్యమించాల్సిన అవసరం ఆసన్నమైందని పిలుపునిచ్చారు. అదే సందర్భముగా ఎన్నో దశాబ్దాలుగా మేడారం జాతరలో సమ్మక్క సారలమ్మ వనదేవతలు గద్దెలకు చేరకముందే ఒక్కరోజు, రెండు రోజుల ముందుగానే సమ్మక్క సారలమ్మ వనదేవతలు ఆడిబిడ్డ ఆదివాసి లక్ష్మీదేవరా ముందే వచ్చి గద్దెలు తోక్కుతుందని అట్లాంటి ఇలవేల్పు లక్ష్మీదేవర లకు, మేడారంలో వనదేవతల ప్రాంగణాన్ని కోట్లాది రూపాయలు ఖర్చు చేసి అభివృద్ధి చేస్తామంటున్న ప్రభుత్వాలు సమ్మక్క సారక్కల ఆడబిడ్డ లక్ష్మీదేవరాలకు విడిది కేంద్రాలు ఏర్పాటు చేసే దానికి కనీసం ఆ దిశగా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఆలోచన చేయకపోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయక పోడ్ దెబ్బ పొలిట్ బ్యూరో సభ్యులు బొల్లెం సారయ్య నాయకపోడ్ దెబ్బ ఉత్తర తెలంగాణ జిల్లాల ఇన్చార్జ్ గాలి సమ్మయ్య నాయక పోడ్ ఆదివాసీ నాయకపోడ్ దెబ్బ విద్యార్థి విభాగం తెలంగాణ స్టేట్ ఇన్చార్జి ఉనేని మధు నాయక పోడ్ దెబ్బ మహిళ విభాగం స్టేట్ ప్రచార కోకన్వీనర్ తైనవేణి సరోజన నాయకపోడ్, తెగలో గుర్రం యాదగిరి, నాయకపోడ్ దెబ్బ న్యాయ విద్యా పరిశోధక విభాగం జాతీయ నాయకులు గుంటి రాజు నాయకపోడ్ దెబ్బ కూలి కార్మికుల హక్కుల విభాగం ఉమ్మడి జిల్లాల కన్వీనర్ అరిగేల స్వామినాద్ నాయకపోడ్ దెబ్బ యువసేన విభాగం ములుగు జిల్లా ఉపాధ్యక్షులు ముసలి కనకయ్య,నాయకపోడ్స్ నిక గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు రమేష్ నాయకపోడ్, దెబ్బ మహిళా సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకురాలు పెద్ది రామక్క నాయకపోడ్, వేలాది మంది నాయక పోడ్ ప్రజలు హాజరైనారు.

# గెలుపు గుర్రాల కోసం కసరత్తు..

- **హస్తం కు పోటెత్తిన ఆశావాహులు.**
- **పక్క ప్రణాళికతో బి.ఆర్.ఎస్.**
- **గ్రామాల్లో మొదలైన ఎన్నికల సందడి.**
- **కీలకం కానున్న యువ ఓటర్లు.**



**నవంబర్ 29. డిడి 9 వార్త వెంకటాపురం.**

తొలి విడత నామినేషన్ల ఘట్టం కొనసాగుతోంది. రెండో విడత నామినేషన్లకు దగ్గర పడుతుంది. మూడో విడత నామినేషన్ల కొరకు ఏజెన్సీలో ప్రధాన పార్టీలు అభ్యర్థుల ఎంపికలో కసరత్తులో మునిగిపోయారు. ప్రజాదరణ ఉన్న అభ్యర్థుల కోసం పార్టీలు పోటీ పడుతున్నాయి. దీంతో పల్లెల్లో రాజకీయ వాతావరణం నెలకుంది. నామినేషన్ ఘట్టం సమీపిస్తుండడంతో రాజకీయ వాతావరణం మరింతగా వేడెక్కుతుంది. వెంకటాపురం మండల కేంద్రంగా ప్రధాన పార్టీలు అన్ని తమతమ అనుచర గణంతో, ఆశావాహులతో, గ్రామ కమిటీలతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసుకుంటున్నాయి. మండలంలో సర్పంచ్ అభ్యర్థుల జాబితా ఇంకా కొలిక్కి రాలేదని తెలుస్తుంది. ప్రధాన పార్టీల నుంచి పోటీ అధికంగా ఉండడంతో ఎంపిక ప్రక్రియ ఆలస్యం అవుతుందని తెలుస్తుంది. కాంగ్రెస్, బి.ఆర్.ఎస్ ఈ రెండు పార్టీలు స్థానిక ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నాయి. వెంకటాపురం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లోనూ ఇదే పరిస్థితి కనిపిస్తోంది. గెలుపును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రధాన పార్టీలు సర్పంచ్ అభ్యర్థుల ఎంపికలో పెద్ద నాయకులు ఆచి తూచి వ్యవహరిస్తున్నారు. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఆశావాహులు అభ్యర్థిత్వాన్ని దక్కించుకోవడాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నారు. అభ్యర్థిత్వం విషయంలో తగ్గేదే లేదన్నట్లు కొందరు వ్యవహరిస్తున్నారు. ఏదేమైనా ఆశావాహులు తలిసినట్లుగా తమకు అభ్యర్థిత్వం రాకపోతే స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్లు వేసే పరిస్థితి మండలంలో కనిపిస్తుంది. మరోవైపు ఈసారి సర్పంచ్ ఎలక్షన్లలో.. యువత ప్రధాన భూమిక పోషించనుంది.. మండలంలో ఇంచుమించు అన్ని గ్రామాలలో సమస్యలు తిష్ట వేసి ఉన్నాయి, ఇసుక లారీల వలన ఘోరంగా దెబ్బతిన్న రోడ్లు.. పట్టించుకోని రాజకీయ నాయకులు పాలనాధికారులు ప్రభుత్వాలు.. ఇవన్నీ తమ దృష్టిలో ఉన్నాయని, ఎవర్ని గెలిపించుకుంటే తమ సమస్యలు తీరుతాయో బాగా ఆలోచించి నిర్ణయం తీసుకొని ఈసారి సర్పంచ్ ఎలక్షన్లో గెలిపించుకుంటామని అనే భావన ఇక్కడ యువతలో, ఓటర్లలో స్పష్టంగా కనబడుతుంది.

# కాంగ్రెస్ పార్టీ నుండి 15వ వార్డు బరిలో నామినేషన్ వేసిన యువ నాయకుడు నగావత్ కిరణ్


**ఏటూరు నాగారం నవంబర్ 29( డి డి 9 వార్త)**

ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలంలోని ఆకులవారికి ఘనపురంకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ యువ నాయకుడు నగవత్ కిరణ్ ఈ ప్రాంత ప్రజలకు కష్టం వస్తే నేను ఉన్న అంటూ 24 గంటలు తన సమయాన్ని కేటాయిస్తూ గ్రామంలో ఉన్న సమస్యలను అధికారులు మరియు స్థానిక మంత్రి సీతక్క గారి దృష్టికి తీసుకెళ్లి ఏ సమస్య వచ్చిన ఒక్క ఫోన్ కాల్ తో వారి ముందు వాలిపోయి వారి యొక్క సమస్యను తీర్చే గొప్ప నాయకుడు నాగవత్ కిరణ్ నామినేషన్ లో భాగంగా ఈరోజు మూడవరోజు చివరి రోజు అయిన ఈ రోజు ప్రజల అభిప్రాయం మేరకు ఏటూరునాగారం గ్రామ పంచాయతీ 15వ వార్డు మెంబర్గా నామినేషన్ వేసి ప్రజలకు తమ వంతు సేవలు అందించడానికి ముందుకు వచ్చిన యువ నాయకుడిని గెలిపించుకోవాలని ఆకుల వారి ఘనపురం చెందిన యువకులు మహిళలు అందరూ కూడా ఏకధాటిపై వచ్చి 15వ వార్డు మెంబర్ గా నగవత్ కిరణ్ నీ భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరడం జరిగింది



# మేడారం జాతరకు వచ్చే భక్తులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- **డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ డాక్టర్ భానోత్ రవీందర్ నాయక్**



**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో రాబోయే శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర 2026 కు జాతరకు వచ్చే భక్త జనులకు మెరుగైన వైద్య సేవలు నిమిత్తము ,ఉమ్మడి వరంగల్ జిల్లా మరియు భద్రాది కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో ఏర్పాటు చేసిన సమన్వయ కమిటీనీ మరియు ఉచిత వైద్య శిబిరాల ముందస్తు ప్రణాళికల ఏర్పాటుకు జరిగిన సమీక్ష సమావేశం లో డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ మరియు ఫ్యామిలీ వెల్ఫేర్ హైదరాబాద్ డాక్టర్ రవీందర్ నాయక్ మాట్లాడుతూ, వచ్చే శ్రీ సమ్మక్క సారమ్మ జాతరకు వచ్చే భక్త మహా జనులకు మెరుగైన వైద్య సేవల నిమిత్తము ,జాతరలో పనిచేసే వైద్య ఆరోగ్య సిబ్బంది ఒత్తిడికి లోను కాకుండా డ్యూటీని ఓన్ చేసుకోవాలని సేవలు అందించినప్పుడే, మెరుగైన వైద్య సేవలు అందించవచ్చునని, ఈ జాతరలో మెరుగైన వైద్య సేవలకు కొరకు నిపుణులైన డాక్టర్లను ఎంజీఎం వరంగల్ , భూపాలపల్లి గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ మరియు ములుగు జనరల్ హాస్పిటల్ నుండి డిప్యూట్ చేసుకుంటున్నామని , డిసెంబర్ 25వ తేదీ నుండి వచ్చే ఫిబ్రవరి 10వ తేదీ వరకు మేడారానికి వచ్చే భక్తులకు వైద్య సేవలు పరంగా ఎటువంటి ఇబ్బందులు గురికాకుండా ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని, డిసెంబర్ 25వ తేదీ నుండి 31వ తేదీ వరకు రోజుకు మూడు(3) క్యాంపులు, జనవరి ఒకటవ తేదీ నుండి 18 తేదీ వరకు రోజుకు 10 ఉచిత వైద్య శిబిరాలను మరియు 19వ తేదీ నుండి నుండి 27 తేదీ వరకు రోజుకు 20 ఉచిత వైద్య శిబిరాలను 28వ తేదీ నుండి 31వ తేదీ వరకు రోజుకు 72 క్యాంపులు చొప్పున మరియు ఫిబ్రవరి 1వ తేదీ నుండి పదవ తేదీ వరకు జాతర తదనంతర క్యాంపులను నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ ఉచిత వైద్య శిబిరాలలో 340 రకాల మందులను ,సర్జికల్ పరికరాలను సమకూర్చుకుంటున్నామని , దీనితో పాటు 19: 108 అంబులెన్స్లను మరియు 40 బైక్ అంబులెన్స్లను ఉపయోగించుకుంటున్నామని, ఫస్ట్ రిఫెరల్ సర్వీసుల కొరకై తాడువాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, సెకండ్ రిఫరల్ సేవలకై జి. జి. హెచ్ ఏటూరు నాగారం మరియు ములుగును, టీరిషరి వైద్య సేవలకు ఎంజీఎం వరంగల్ ను ఉపయోగించుకుంటున్నామని తెలిపారు. నిపుణులైన వైద్యులు, వైద్యాధికారులు, ప్యారా మెడికల్ సిబ్బంది రాపిడ్ రెస్పాన్స్ టీములు మరియు సపోర్టింగ్ సిబ్బందిని జాతరకు డిప్యూటీ కొరకై ముందస్తుగానే సంబంధిత శాఖల ఉన్నత అధికారులకు లెటర్లను పంపిస్తున్నామని, జాతరలో ఉత్తమ సేవలు అందించడానికి డిప్యూటీ సిబ్బందికి సంబంధిత జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు జూమ్ మీటింగ్లు నిర్వహించాలని ఉమ్మడి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సమన్వయం చేసుకొని పనిచేస్తారని తెలిపారు. ఇంటర్ డిపార్ట్మెంటల్ సమన్వయము ఔషధాల నిల్వలు వ్యాధి పర్యవేక్షణ వ్యవస్థను బలపితం పై కూడా దృష్టిని పెట్టాలని శాఖ అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డాక్టర్ గోపాల్ రావు, డాక్టర్ అప్పయ్య డాక్టర్ సాంబశివ రావు డాక్టర్ మధుసూదన్ డాక్టర్ మల్లికార్జున్, డాక్టర్ రవి రాథోడ్ డాక్టర్ ప్రసాద్ జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డాక్టర్ విపిన్ కుమార్, డాక్టర్ క్రాంతి కుమార్, జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ పవన్, కుమార్, డాక్టర్ శ్రీకాంత్, ఏమో సంపత్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ దుర్గారావు, ప్రసాద్, వెంకటపతి రాజు మానిటరింగ్సూపర్వైజర్స్ వెంకట్ రెడ్డి, సురేష్ బాబు, భూపాల్ రెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు ఆర్బిఎస్కే డాక్టర్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యార్థుల ఆరోగ్యం, మెనూపై హెచ్ఎం, టీచర్లదే బాధ్యత ఐటీడీఏ పీఓ బి. రాహుల్

- **దుమ్ముగూడెం ఆశ్రమ పాఠశాలలు, జిపిఎస్ పాఠశాలల్లో ఐటీడీప పీఓ ఆకస్మిక తనిఖీ**

**దుమ్ముగూడెం, నవంబర్ 29 (డీడీ9 వార్త)**

గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణతో పాటు, మెనూ ప్రకారం సమయానుకూలంగా పౌష్టికాహారం అందించాల్సిన బాధ్యత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులపైనే ఉందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ స్పష్టం చేశారు. విద్యార్థుల చదువుకు ఎటువంటి ఆటంకం కలగకుండా చూడాలన్నారు. శనివారం నాడు దుమ్ముగూడెం మండలంలోని కే. రేగుబల్లి గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల, కే. గంగోలు, కొంగ వాగు గుంపు జీపీఎస్ పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆశ్రమ పాఠశాలలో వసతి గృహం, వంటగది, డైనింగ్ హాల్, స్టోర్ రూమ్‌తో పాటు విద్యార్థులకు వండిన ఆహారాన్ని పీఓ పరిశీలించారు. నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందించాలి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థినులకు చదువుతో పాటు మెనూ ప్రకారం మంచి పౌష్టికరమైన ఆహారం అందించాలని సూచించారు. వంట సిబ్బంది పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాలని, విద్యార్థులకు వడ్డించే ముందు ఉపాధ్యాయులు, సిబ్బంది ముందుగా తిని నాణ్యతను నిర్ధారించుకోవాలని ఆదేశించారు. ఖాళీ సమయాలలో కెరీర్ గైడెన్స్ చార్టులు పరిశీలించి, భవిష్యత్తు కోసం ఇప్పటి నుంచే సిద్ధం కావాలని విద్యార్థినులకు సూచించారు. అనంతరం జీపీఎస్ పాఠశాలల్లో 'ఉద్దీపకం' వర్క్‌బుక్‌ల అమలును పరిశీలించారు. బాలబాలికల విద్యాభ్యాసం పునాది స్థాయి నుంచే పటిష్టంగా ఉండాలని, దీని కోసమే ప్రవేశపెట్టిన 'ఉద్దీపకం' ద్వారా వెనుకబడిన పిల్లలను గుర్తించి, వర్క్‌బుక్‌లోని అంశాలు, కూడికలు, తీసివేతలు సక్రమంగా చేసేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని పీఓ రాహుల్ ఆదేశించారు. ఉపాధ్యాయులు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రేగుబల్లి పాఠశాల హెచ్ఎం సావిత్రి, వార్డెన్ పార్వతి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.





# దశదిశ మార్చిన దీక్షా దివస్...

- **తెలంగాణ ఉద్యమం నాటి జ్ఞాపకాలు**
- **కేసీఆర్ ఆమరణ దీక్షతో ప్రారంభమైన శంకుస్థాపన—తెలంగాణ చరిత్రకు కొత్త అధ్యాయం**
- **అమరవీరులకు ఘన నివాళులు అర్పించిన బీఆర్ఎస్ నాయకుడు వ్యాల్ల హరిష్ రెడ్డి**

**పెద్దపల్లి బ్యూరో, నవంబర్ 29 (డిడి9 వార్త):**

తెలంగాణ రాష్ట్ర సాధనకు దారితీసిన కీలక ఘట్టాల్లో దీక్షా దివస్ ప్రత్యేక స్థానం కలిగి ఉందని బీఆర్ఎస్ నాయకుడు వ్యాల్ల హరిష్ రెడ్డి పేర్కొన్నారు. నవంబర్ 29 దీక్షా దివస్ సందర్భంగా మంగళవారం స్థానిక ప్రధాన చౌరస్తాలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా హరిష్ రెడ్డి చేతుల మీదుగా తెలంగాణ అమరవీరుల స్థూపానికి పూలతో ఘన నివాళులు అర్పించారు. అనంతరం బీఆర్ఎస్ అధినేత, రాష్ట్ర నిర్మాణ శిల్పి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.

**తదుపరి వ్యాల్ల హరిష్ రెడ్డి మాట్లాడుతూ...**

“తెలంగాణ ఉద్యమ చరిత్ర వేల పుటల మహాగ్రంథం. అంతలో దీక్షా దివస్ మాత్రం అసాధారణ ఘట్టం. ఉద్యమాన్ని విజయపథంలోకి మలిచిన 11 విశేష రోజులు” అని పేర్కొన్నారు.

**కేసీఆర్ ఆమరణ దీక్షను గుర్తు చేస్తూ...**

“ప్రత్యేక రాష్ట్రం వచ్చుడో... కేసీఆర్ సచ్చుడో! కేసీఆర్ శవయాత్రో... తెలంగాణ జైత్రయాత్రో!” అని ఉద్యమం గర్జించిన ఆత్మవిశ్వాసం దేశంలో ఏ నేతకు ఉండదు. అది కేసీఆర్ ఒక్కడికే సాధ్యం. తెలంగాణ కోసం ప్రాణంను పణంగా పెట్టి చేసిన ఆ రణగర్జన ఢిల్లీని వణికించింది.”

**2009 నవంబర్ 29 నాటి చారిత్రక క్షణాలను తలచుకున్నారు.**

కేసీఆర్ చేసిన ఆమరణం—అది సాదాసీదా దీక్ష కాదు. అది అరవై ఏళ్ల పోరాటానికి క్లైమాక్స్ ఎపిసోడ్. ఆయన పిలుపుతో ఏకమై నడిచిన ప్రజాసైన్యం ఆయనకు కవచం. కేసీఆర్ మొండి ధైర్యం, నిర్భయ దీక్షను చూసి దేశం ఆశ్చర్యపోయింది. కేసీఆర్ సాధించిన తెలంగాణ ప్రకటనే ఆ పోరాటానికి నిదర్శనమని, ఆ మహాగౌరవాన్ని గుర్తు పెట్టుకుని ప్రతి తెలంగాణ వాడూ దీక్షా దివస్‌ను గౌరవంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఐత శివకుమార్, రమణ రెడ్డి, రవి నాయక్, బక్కి కిషన్, మెరుగు చంద్ర మొగిలి, జాహిద్ పాషా, కృష్ణ స్వామి, అనుముల కళావతి, పరుశ స్వాతి, రామ స్వామి, అల్లి గణేష్, బోట్ల పోషం, బూరుగు వంశీక్రిష్ణ, అత్తరుద్దీన్, ఉదయ్, శ్రీనివాస్ రావు, సిగిరి రాము, నడిపల్లి సాయి, షరీఫ్, తిరుమల్, గొర్రె శంకర్, గొర్రె నర్సింగ్, కొండ సురేష్, అనిల్, పోయిల రవి, శ్యామ్, ప్రవీణ్, యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం మణుగూరు రైల్వే లైన్ కు గ్రీన్ సిగ్నల్

**డిడి9వార్త /రామగుండం నవంబర్ 29:**

దాదాపు పదేళ్లకుగా పెండింగ్‌లో ఉన్న రామగుండం-మణుగూరు కొత్త రైల్వే లైన్ నిర్మాణానికి కేంద్ర రైల్వే శాఖ నుండి ఇన్‌ప్రిన్సిపల్ అప్రూవల్ (సూత్ర ప్రాయ ఆమోదం) లభించింది.ఎంపీ గడ్డం వంశీకృష్ణ పోరాట ఫలితంగానే రైల్వే సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం అవుతున్నాయని హర్షం వ్యక్తం చేస్తున్న పెద్దపల్లి ప్రజలు.ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌కు సంబంధించిన డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డి పి ఆర్ ) ఇప్పటికే సిద్ధమైందని, సుమారు ₹4,000 కోట్ల వ్యయంతో ఈ కొత్త రైల్వే మార్గాన్ని త్వరలో ప్రారంభించేందుకు రైల్వే శాఖ ముందుకు రావడం చారిత్రక పరిణామమరూ ఎంపీ వంశీకృష్ణ.ఈ రైల్వే లైన్ సింగరేణి కార్మికులకు, సింగరేణి ప్రాంత ప్రజలకు,బొగ్గు రవాణాకు ఎంతో ఉపయోగపడటమే కాకుండా ప్రయాణ సౌకర్యాలు మెరుగుపడతాయి.దేశంలోనే అతిపెద్ద పండగ అయిన సమ్మక్క సారక్క జాతర కు వెళ్ళే వేలాదిమంది ప్రయాణికులకు ఈ రైల్వే లైన్ గొప్ప అవకాశం.దీంతో మంథని,మేడారం భక్తులకు ప్రత్యేక కనెక్టివిటీ పెరుగుతుంది.గత పదేళ్లలో వెనుకబడిన పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంలో భాగంగానే తాను ఈ ప్రాజెక్ట్‌పై దృష్టి పెట్టానని తెలిపారు ఎంపీ వంశీకృష్ణ.పెద్దపల్లి-మంచిర్యాల ప్రాంతాల్లో రైల్వే లైన్స్, రోడ్లు, ఎన్ హెచ్ 63 అభివృద్ధి - ఇవన్నీ మా ప్రధాన అజెండా అన్నారు.

# ఇసుకలారీలతో ద్వంసమైన రోడ్డు.. టైల్స్ పనులు!!

- **తాడ్వాయిలో ద్వంసమైన రోడ్డు,,టైల్స్ పనులు,,**
- **కోట్లనిధులు కొల్లగొడుతున్న కాంట్రాక్టర్లు,,**
- **పట్టించుకోని ఎన్ హెచ్ అధికారులు,,,**
- **ప్రయణికులు,,స్తానికులకు ఇబ్బందులు,,**

**ఏటూరినాగారం క్రైం నవంబర్ 29 (డిడి 9 వార్త)**

ప్రయణికుల కోసం నిర్మించిన రోడ్డు ,టైల్స్ పనులు మూన్నాళ్లకె ద్వంసమవుతున్నాయి, ఇసుకలారీలు అధికలోడుతొ వెల్లుతున్నాయి,,వాటివలనరోడ్డుపనులు పాడవుతున్నాయి. ఇదిలా ఉండగా రోడ్ పక్కనె లక్యలాదిరూపాయలతొ టైల్స్ వేశారు, రెండురోజుల కిందట వీటిమీద నుంచి లారీలు అదుపుతప్పి వెల్లాయి. మండలకేంద్రమైన తాడ్వాయిలో ఎస్సి కాలనీకి వెల్లెవైపునుంచి మసీదుదాక టైల్స్ నాశనమయ్యాయి, పనులుచేపట్టిన కాంట్రాక్టర్ దగ్గర ఉండక గుమస్తాకు అప్పగించారు, ఈక్రమంలో టైల్స్





కింద కందకం తీసిపునాదిలో గట్టిమట్టి పోయాల్సి ఉంది, ఇలాకాకుండా అధికారులు ఎవరుచూడటం లేదనిభావించిన కాంట్రాక్టర్ నాసిరకమైన పనులను చేయించారు, ఈక్రమంలో ఇసుకలారీలు వెగంగా పోవడం మూలంగా అదుపు తప్పిరోడ్డుపక్కకు వెల్లాయి, ఈక్రమంలో రోడ్డుకొట్టుకు పోయి గీతలుపడింది, టైల్స్ పర్లాంగు దూరందాక పగిలిపోయాయి, లక్షలాదిరూపాయలు వెచ్చించి నిర్మించిన పనులు మూన్నాల్లకె పాడవడంపై ఆరోపనలు వస్తున్నాయి, ప్రయణికులకు, స్తానికులకు రోడ్డుసౌకర్యం కలుగుతుంది, రోడ్డు ఇరుకుగా ఉండటం మూలంగా కొత్తగారోడ్డునిర్మాణానికి నిధులను మంజూరిచేశారు,

**హైవె అధికారుల నిర్లక్ష వ్యవహరమె,,!!**

రోడ్డుపనులు చేసెసమయంలోపనులును హైవె అధికారులు పట్టించుకోవడం లేదనె ఆరోపనలు వస్తున్నాయి. లక్షలాదిరూపాయలను ప్రభుత్వం వెచ్చించింది సంబందిత శాఖ అధికారులు ఏనాడైన పట్టించుకుంటె కథా?అని ప్రజలు అంటున్నారు, మండలకెంద్రమైన తాడ్వాయిలో తారురోడ్,, నిర్మించారు కాని దీనినికూడ క్యూరింగు లేకుండా చేసివదిలేశారు, ఇసుకలారీలు నడవటం మూలంగా రోడ్డంతా అతుకుల బొంతవలెనె దగ్గరికి వొత్తకొచ్చింది, ఏనాడుకుడ హైవె అధికారులు పరశీలించలేదనె విమర్సలొస్తున్నాయి. అదధికారులు పనులను పట్టించుకోకపోవడమె కాంట్రాక్టర్ పనులును ఇష్టారాజ్యంగా చేస్తున్నారు,

**వర్షా లుకురిస్తె డ్రైనేజంతా ఇండ్లలోనె,,!!**

వర్షాలు కురిస్తె డ్రైనేజి అంతా ఇండ్లలోకి వస్తాయి అని స్తానుకులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు, బస్టాండు నుంచి మసీదు దాక వేసినటైల్స్ నిర్మాణం పటిష్టంగా లేదంటున్నారు, నాసిరకంగా చేస్తున్నారంటున్నారు ఇప్పటికైన సంబంధిత శాఖ అధికారుల పనులను పట్టించుకోని నాణ్యతగా చేయించుటకు చర్యలు చేపట్టాలని ప్రజలు, ప్రయణికులు అధికారులను కోరుతున్నారు,





# ఆరెస్సెస్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా మాతృ సమ్మేళనం

- **నారిశక్తి, కుటుంబ విలువలు, పర్యావరణ పరిరక్షణపై వక్తల సందేశాలు**
- **సప్తశక్తి మహిళా సమ్మేళనంలో విశిష్ట అతిథి సోమవారం లావణ్య**

**పెద్దపల్లి బ్యూరో, నవంబర్ 29 (డిడి9 వార్త):**

రాష్ట్రీయ స్వయంసేవ సంఘం శతజయంతి ఉత్సవాల సందర్భంగా గోదావరిఖని శారదానగర్‌లోని శిశుమందిర్ స్కూల్లో సప్తశక్తి మాతృ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా సోమవారం లావణ్య హాజరయ్యారు. వక్తలుగా చందా విద్య, తారాబాయి ఠాగూర్, కార్యనిర్వహణ అధ్యక్షురాలు కోట తిరుమల, శిశుమందిర్ ఉపాధ్యాయురాలు ఝాన్సీ మేడం పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుటుంబ ప్రబోధం, పర్యావరణ పరిరక్షణ, నారిశక్తి వంటి అంశాలపై విలువైన సందేశాలు అందించారు. విద్యార్థులు మంచి ప్రవర్తన అలవర్చుకొని సమాజం-కుటుంబం-దేశాభివృద్ధికి కర్తవ్య బద్ధంగా వ్యవహరించాలని వక్తలు సూచించారు. సమాజ సేవలో విశేషంగా ఎదిగిన కాశీ అన్నపూర్ణమ్మ, వెల్ది కవిత, జ్యోతి గార్లను ఆదర్శ మహిళలుగా సన్మానించారు. శిశుమందిర్ విద్యార్థులు నారి శక్తి మనుల రూపాలలో ప్రదర్శనలు అందించి కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.









# కేసీఆర్ ఉద్యమం చరిత్రలో చెరగని అక్షరాలు

- **ఉద్యమ చరిత్ర తెలిసినప్పడే చరిత్ర సృష్టించగలం**
- **కాంగ్రెస్ దుష్ప్రచారానికి బలైన బీఆర్ఎస్**
- **మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**పెద్దపల్లి బ్యూరో, నవంబర్ 29 (డిడి9 వార్త):**

దీక్షా దివస్ సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్తూపం, తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నివాళులు అర్పించిన అనంతరం, బీఆర్ఎస్ కార్యాలయంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు చేపట్టిన ఉద్యమం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్ తదితరులు కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

**అనంతరం పుట్ట మధూకర్ మాట్లాడుతూ...**

కేసీఆర్ నాయకత్వంలో జరిగిన తెలంగాణ ఉద్యమం ప్రపంచానికే శాంతియుత ఉద్యమానికి ముద్దుబిడ్డగా నిలిచిందని పేర్కొన్నారు. ఎలాంటి రక్తపాతం, కర్ఫ్యూలు, లాఠీచార్జీలు లేకుండా రాష్ట్రం సాధించగలిగామని, ఇది తెలంగాణ ప్రజల ఐక్యతకు నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ పాలనలో 1200 మంది విద్యార్థులు బలిదానాలు చేసిన వాస్తవాన్ని ప్రజలు మర్చిపోలేరని గుర్తుచేశారు. కేసీఆర్ పది ఏళ్లపాటు చేపట్టిన పరిపాలన తెలంగాణను దేశానికే దిక్సూచిగా నిలబెట్టిందని, అభివృద్ధి—సంక్షేమ పరంగా బీఆర్ఎస్ ప్రభుత్వం చూపిన ప్రతిభకు రాష్ట్రం ఋణపడి ఉందన్నారు. ఇంకా నేటికీ ప్రజలు బీఆర్ఎస్ కండువా వేసుకుని తమకు ఆశీర్వాదాలు అందిస్తుంటారని తెలిపారు. కాంగ్రెస్ పన్నిన దుష్ప్రచారాలు అప్పుడు మనలను



ప్రజలనుంచి దూరం చేశాయని, వాటికి ధీటుగా ఎదురుదాడి చేయలేకపోవడం తమ తప్పేనని అన్నారు. బీఆర్ఎస్‌కు గొప్ప చరిత్ర ఉందనీ, ఆ చరిత్రను అర్థం చేసుకున్నప్పుడు మాత్రమే మళ్లీ చరిత్ర సృష్టించగలమని చెప్పారు. ఇప్పటికీ కాంగ్రెస్ పాలకులు అబద్ధాలు, మోసాలను కొనసాగిస్తూనే ఉన్నారని మధూకర్ ఆరోపించారు. “మనకు ఏమీ అర్థం కాదు... మనల్ని ఎవరూ ఎదురించలేరనే అహంకారంతో రాష్ట్రాన్ని దివాలా దిశగా నడిపిస్తున్నారు” అని విమర్శించారు. చిన్న కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలు హాస్యాస్పదమని అన్నారు. 2008లో శంఖుస్థాపన చేసినప్పటి నుంచి 2014 వరకూ కాంగ్రెస్ నేతలే అధికారంలో ఉండి కూడా పనులు ముందుకు తీసుకు రాలేదని గుర్తు చేశారు. తాను ఎమ్మెల్యేగా ఉండగా అప్పటి మంత్రులు పెట్టిన అవరోధాల వల్ల సమస్యలు పరిష్కరించలేక పోయానని చెప్పారు. “ఇప్పటికీ కాంగ్రెస్ చేసిన ఆలస్యం కనిపించదు, కానీ మనపై మాత్రం సంశయం పెడుతున్నారు” అని అసహనం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పది ఏళ్లలో చేసిన అభివృద్ధిని కాంగ్రెస్ తట్టుకోలేకపోతుందని, ప్రతి కార్యకర్త దీక్షాదివస్ చరిత్రను తెలుసుకుని ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు.